ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 08.04.2026 సమయం : 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.
2. మిషన్ భగీరథ, ఉపాధి హామీ పథకం పనులు, ఏజెన్సీ గ్రామాల్లో పెసా చట్టం అమలుపై మంత్రి సీతక్క ఈరోజు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.
3. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.
4. 2029 నుండి అమలులోకి రానున్న 33 శాతం మహిళా రిజర్వేషన్లకు మార్గం సుగమం చేసిన "నారీ శక్తి వందన్ అధినియం" ఒక చారిత్రాత్మక ముందడుగు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కొనియాడారు.

------------------------------

**వాకిటి శ్రీహరి**

విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలు సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి లతో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి కోటి 20 లక్షల ఎంపీ నిధులతో నిర్మించిన ఎస్సీ సంక్షేమ బాలికల హాస్టల్ భవనాన్ని

ప్రారంభించి, మర్రికుంట కేజీవిబీ పాఠశాలలో 80 లక్షలతో చేపట్టే మౌళిక వసతుల కల్పన పనులకు శంకుస్థాపన చేశారు.

**పీటీసీ – వనపర్తి**

--------------------------

**సీతక్క**

మిషన్ భగీరథ, ఉపాధి హామీ పథకం పనులు, ఏజెన్సీ గ్రామాల్లో పెసా చట్టం అమలుపై మంత్రి సీతక్క ఈరోజు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల త్రాగునీటి అవసరాలను తీర్చడానికి రిజర్వాయర్లలో తగినంత నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఉన్న నీటిని పొదుపుగా, జాగ్రత్తగా వినియోగించాలని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి ప్రతిరోజూ నీటి సరఫరా నివేదికలను అందజేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాబోయే రెండు నెలలు అత్యంత కీలకమని మంత్రి చెప్పారు. ఒకవేళ నీటి వనరుల వద్ద కొరత ఏర్పడితే, తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు.

**డెస్క్**

-------------------------------

**ఎంపీ వంశీకృష్ణ**

కార్మికుల సంక్షేమం కోసం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఈఎస్ఐ ఆసుపత్రి వచ్చేంతవరకు పోరాడుతానని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు వంశీ కృష్ణ తెలిపారు. సింగరేణి విశ్రాంతి కార్మికులకు పదివేల రూపాయల పెన్షన్ ఇచ్చేలా చర్యలు చేపడతామన్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో సింగరేణి కార్మికులతో ఎంపీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను మినహాయింపు కోసం పార్లమెంట్ లో మాట్లాడడం జరిగిందన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశాలలో

తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నిధులపై, స్థానికంగా విమానాశ్రయం ఏర్పాటు చేయడం గురించి ప్రస్తావించినట్లు ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.

**పీటీసీ - పెద్దపల్లి**

----------------------------

**చామల**

ముఖ్యమంత్రి కావాలనే తన కోరిక నెరవేరకపోవడంతోనే, హరీష్ రావు ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గాంధీ భవన్ లో విలేకరుల సమావేశంలో ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... అధికారం కోల్పోయిన అసహనంతోనే ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కించపరుస్తున్నారని అన్నారు. 2014 - 2018 ఎన్నికల మేనిఫెస్టోలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో BRS విఫలమైందని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా ఎస్సీ ముఖ్యమంత్రి, ఎస్సీలకు మూడెకరాల భూ పంపిణీ వంటి వాగ్దానాల పైన చర్చకు సిద్ధమా? అని హరీష్ రావు కు సవాల్ విసిరారు.

డెస్క్

--------------------------------

**ఎంపీ మల్లు రవి**

గత 75 సంవత్సరాలుగా రైల్వే లైన్ నోచుకోని దక్షిణ తెలంగాణ ప్రాంతంలోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి డోర్నకల్ - గద్వాల రైల్వే లైన్ మంజూరు చేయాలనీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి డిమాండ్ చేశారు. ఈరోజు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పొలిటికల్ అఫైర్స్ కమిటీలో డోర్నకల్ - గద్వాల రైల్వే లైన్ కు సంబంధించి తీర్మానం చేశామని తెలిపారు. రాష్ట్ర సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు డోర్నకల్ - గద్వాల రైల్వే లైన్ అలైన్మెంట్,రఫ్ డి.పి.ఆర్ పూర్తి చేశారని స్పష్టం చేశారు.

**బైట్ - ఎంపీ డాక్టర్ మల్లు రవి**

**పీటీసీ – వనపర్తి**

----------------------------

**కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల సందర్భంగ నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో కోటి 91 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ… పేదలు, గర్భాణీ స్త్రీలకు వైద్య సహాయం అందించడానికి ప్రభుత్వ నిధులతో పాటు, ప్రతీక్ ఫౌండేషన్ విరాళంగా ఇచ్చిన 50 లక్షల రూపాయల వ్యయంతో అవసరమైన మౌలిక సదుపాయాలు, డాక్టర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**పీటీసీ – నల్గొండ**

--------------------------

**ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను 9 కోట్ల రూపాయల నిధులతో ఆధునికరిస్తామని ఎంఎల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుత కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో ఇటీవల నిధులు మంజూరు అయ్యాయి. కళాశాలలకు వేసవి సెలవులు రావడం వల్ల పనులను ప్రారంభించనున్నారు.

**పీటీసీ – నాగర్ కర్నూల్**

--------------------------------

**MOTHER DAY**

సిద్దిపేట జిల్లాలోని అన్ని ప్రభుత్వ మాతా-శిశు ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణి మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. ఈ రోజు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన "సేఫ్ మదర్ డే" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

**పీటీసీ - సిద్దిపేట**

------------------------

**మంచిర్యాల**

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు చేయడం ద్వారా మాత శిశు సంరక్షణకు కృషి చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సురక్షిత మాతృత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని మాత శిశు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ తో కలిసి హాజరయ్యారు.

**పీటీసీ - మంచిర్యాల**

------------------------------

**మెదక్ జిల్లా**

మెదక్ జిల్లా రామాయంపేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మౌలిక వసతులు,విద్యా నైపుణ్యాల పై సంతృప్తి వ్యక్తం చేశారు. 10వ తరగతి విద్యార్థినిలకు కలెక్టర్ స్వయంగా పాఠాలు బోధించి విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. ఆహార మెనూ సక్రమంగా అమలు చేయాలని సూచించారు.

**బైట్ - కలెక్టర్ ప్రతిమ సింగ్**

**పీటీసీ – మెదక్**

--------------------------------

**రామ చందర్ రావు**

2029 నుండి అమలులోకి రానున్న 33 శాతం మహిళా రిజర్వేషన్లకు మార్గం సుగమం చేసిన "నారీ శక్తి వందన్ అధినియం" ఒక చారిత్రాత్మక ముందడుగు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు కొనియాడారు. కొండాపూర్‌లోని శిల్పా పార్క్ అపార్ట్‌మెంట్స్ నివాసితులను ఉద్దేశించి రామచందర్ రావు మాట్లాడుతూ... ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ గురించి ఆయన తెలిపారు. ఫారమ్ 6, 7, 8 ద్వారా ఓటర్ల జాబితాలో ఉన్న డూప్లికేట్ పేర్లను, మరణించిన వారి పేర్లను తొలగించి జాబితాను సరిదిద్దమే దీని ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. "డిటెక్ట్-డిలీట్-డీపోర్ట్"పై మాట్లాడుతూ... పాతబస్తీలో రోహింగ్యాల వంటి అక్రమ చొరబాటుదారుల ఓటర్ల నమోదును అరికట్టాల్సిన ఆవశ్యకతను ఆయన గుర్తు చేశారు.

**డెస్క్**

-----------------------------------

**వ్యవసాయ విశ్వవిద్యాలయం**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ, సంయుక్తంగా చేపట్టిన 1200 మంది వాలంటీర్లతో మొదటి బ్యాచ్ భూఆరోగ్య శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, ఆరోగ్యకరమైన పంటల కోసం భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని

పిలుపునిచ్చారు. ఈ ఖరీఫ్ సీజన్ ముగిసేలోపు రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల భూసార పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

**MSV**

----------------------------------

**కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

జగిత్యాల జిల్లా మెట్టుపల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తూ పాత బస్టాండ్ సమీపంలో 63వ నంబర్ జాతీయ రహదారిపై రైతులు ధర్నాకు దిగారు. స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

**పీటీసీ - జగిత్యాల**

---------------------------------

**జాబ్ మేళా**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధి కల్పన కేంద్రంలో రేపు మినీ జాబ్ మేళా నిర్వహి స్తున్నట్లు, జిల్లా ఉపాధి కల్పన అధికారి నీల రాఘువేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. టామ్ కామ్ తో పాటు పలు సంస్థలు మినీ జాబ్ మేళా ను నిర్వహిస్తున్నాయని తెలిపారు.. ఎస్ఎస్ సి, , ఇంటర్, బీఎస్సీ నర్సింగ్, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులకు ఉపాధి కల్పిస్తాయని తెలిపారు.

**పీటీసీ - సిరిసిల్ల**

-----------------------------------

**నల్గొండ జిల్లా**

నల్లగొండ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.

**పీటీసీ – నల్గొండ**

--------------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 8$^{TH}$ APRIL, 2026**

**MSV:HR (Released at 16:34)**



**<u>JAGTIAL:</u> Farmers in Jagitial district staged a protest on National Highway 63 near the old bus stand in Metpally town, demanding the immediate establishment of maize procurement centers. The protesters expressed frustration over the lack of fair prices for their crops and urged the government to initiate official purchasing units without delay. This road blockade led to a temporary disruption of traffic in the area. Local agricultural officials eventually arrived at the scene and initiated discussions with the farmers, providing assurances that prompt action would be taken to resolve the issue and address their grievances. PTC/JGL 8**

**<u>SRIHARI:</u> Minister for Animal Husbandry and Sports, Vakiti Srihari, emphasized that the Telangana government prioritizes strengthening the education sector during his visit to Wanaparthy on Wednesday. Alongside MP Mallu Ravi and MLA Tudi Megha Reddy, the Minister inaugurated an SC Girls' Hostel built with ₹1.20 crore of MP funds. He also laid the foundation for ₹80 lakh worth of infrastructure projects at Marrikunta KGVB school. While interacting with students, he urged them to utilize government facilities to achieve their goals. District Collector Adarsh Surabhi and SATS Chairman Shivasena Reddy also attended the developmental program. PTC/WPY 9**

**<u>KOMATIREDDY:</u> Minister Komatireddy Venkat Reddy inaugurated a newly constructed Urban Primary Health Centre (UPHC) in Manyam Chelka, Nalgonda, built at a cost of ₹1.91 crore. Speaking during the ongoing Health Week celebrations, the Minister highlighted that the facility, supported by ₹50 lakh from the Prateek Foundation for infrastructure, aims to provide accessible healthcare to the poor and pregnant women. He noted that the foundation would also facilitate emergency medicines through local tie-ups and potentially provide meals via the Akshaya**

**Foundation. Collector B. Chandrasekhar urged citizens to utilize the free services, including HPV vaccinations, while MLC Shankar Nayak and Mayor Chaitanya Reddy praised the initiative for decentralizing medical care from the main government hospital. Various health officials and public representatives attended the event. PTC/NGL 12**



**<u>HARISH :</u> MP Chamala Kiran Kumar Reddy criticized Harish Rao at Gandhi Bhavan, accusing him of attempting to defame the state government due to his lost chief ministerial ambitions. He challenged the BRS to a debate on their unfulfilled 2014 and 2018 manifesto promises, including Dalit CM and land distribution pledges. The MP further attacked the BJP for misleading the public since 2014 regarding black money and jobs. He asserted that the BRS only left behind massive debts, whereas the current government is focused on public service rather than the corruption seen under the previous decade of governance. DESK 8**

**<u>PEDDAPALLI:</u> Peddapalli Member of Parliament Vamshi Krishna visited Godavarikhani on Wednesday to meet with Singareni workers and discuss their welfare. During the meeting, the MP pledged to continue his struggle until an ESI Hospital is established in the Ramagundam industrial area for the benefit of the labor force. He also committed to taking necessary steps to ensure retired Singareni employees receive a monthly pension of 10,000 rupees. Furthermore, the MP highlighted his efforts in Parliament regarding income tax exemptions for Singareni workers and the allocation of funds to Telangana. He informed the**

**gathering that he had recently advocated for the development of a local airport during parliamentary sessions. PTC/PP 10**

**<u>NARI SHAKTI:</u> Addressing residents of Shilpa Park Apartments in Kondapur, BJP Telangana State President N. Ramchander Rao lauded the "Nari Shakti Vandan Adhiniyam" as a historic step toward 33% women's reservation starting in 2029. He clarified that the Special Intensive Revision (SIR) is an Election Commission mandate to purify voter lists by removing duplicates or deceased entries through Forms 6, 7, and 8. Emphasizing the "Detect–Delete–Deport" strategy, he noted the necessity of addressing illegal registrations, such as those involving Rohingyas in the Old City. Highlighting economic stability, Rao credited Prime Minister Modi for maintaining steady fuel prices and reducing excise duty despite global conflicts causing 50% price hikes elsewhere. He concluded by affirming India's rising global diplomatic strength and internal security under the current leadership. DESK 12**



**<u>DAMODAR:</u> MLC Kuchukulla Damodar Reddy announced that the Government Junior College in Nagar Kurnool district headquarters will be reconstructed with modern facilities at an estimated cost of ₹9 crore. During an inspection with engineering and intermediate education officials, the MLC noted that the building had fallen into disrepair due to decades of neglect by previous administrations. Following the foundation stone laying by the In-charge Minister, construction is set to commence during the summer holidays to avoid academic disruption. The project aims to meet contemporary educational needs and is expected to be completed within eighteen months. The MLC emphasized the**

**government's commitment to providing a state-of-the-art learning environment for local students.PTC/NKL 11**

**<u>DOUBLE BEDROOM:</u> The open auction for over 1,400 shops in double-bedroom housing colonies under the Hyderabad Metropolitan area is set to begin on April 9 and continue until April 21. These shops, ranging from 60 to 400 square feet, are located across 36 colonies in Hyderabad, Rangareddy, Medchal-Malkajgiri, and Sangareddy districts. Housing Corporation MD V.P. Gautham stated that the auction proceeds will be deposited as a corpus fund for the maintenance and development of these specific colonies, managed by resident welfare associations. Interested bidders can register at the respective RDO offices with the required EMD before the auction sessions. DESK 9**

**<u>STRAY DOGS:</u> District Veterinary and Animal Husbandry Officer Dr. G.V. Ramesh issued a stern warning against the inhumane killing or relocation of stray dogs in Nalgonda district. Under the Prevention of Cruelty to Animals Act 1960 and the Animal Birth Control Rules 2023, harming animals is a serious offense. Furthermore, Section 325 of the Bharatiya Nyaya Sanhita classifies killing or poisoning dogs as a punishable crime carrying up to five years of imprisonment. Authorities urged citizens to report such incidents to the Collectorate or local police while directing panchayats to raise awareness about animal compassion and legal consequences. DESK 9**



**<u>RBI:</u> The Reserve Bank of India has kept interest rates unchanged at 5.25 percent. Announcing the first bi-monthly monetary policy for the current fiscal, RBI Governor Sanjay Malhotra today said that the Monetary Policy Committee has unanimously decided to retain the repo rate at 5.25 per cent with a neutral stance. Consequently, the standing deposit facility rate remains at 5 per**

**cent and the marginal standing facility rate and the Bank Rate remains at 5.50 per cent. Bi-monthly Meeting of the committee began on Monday under the chairmanship of the Governor. Monetary policy Committee has also expected that the GDP for the last financial year will be at 7.6 percent while for the current fiscal year, it will be at 6.9 per cent. RBI has projected that CPI inflation for the current financial year will be at 4.6 percent. Mr Malhotra said, 'Persistently elevated energy prices due to the West Asia conflict and possible El Niño conditions pose upside risks to inflation.' On the West Asia conflict, RBI has taken a wait-and-watch approach, citing the changing circumstances and the evolving growth-inflation outlook.NSD14**

**CEASEFIRE: India has welcomed the ceasefire reached between the United States and Iran. In a statement, the Ministry of External Affairs expressed hope that it will lead to a lasting peace in West Asia and unimpeded freedom of navigation and global flow of commerce through the Strait of Hormuz. The Ministry stated that India has continuously advocated de-escalation, dialogue and diplomacy, which are essential to bring an early end to the ongoing conflict. It added that the conflict has already caused immense suffering to people and disrupted global energy supply and trade networks. DESK 8**

**MEDAK: Medak District Collector Pratima Singh visited the Kasturba Gandhi Balika Vidyalaya in Ramayampet, expressing satisfaction with the infrastructure and educational standards. During her visit, she personally taught lessons to tenth-grade students and assessed their academic proficiency. She instructed the staff to strictly implement the prescribed menu, ensure high-quality education, and maintain clean surroundings. Following the school inspection, the Collector visited a local ration shop and directed the concerned authorities to ensure the seamless distribution of three months' worth of essential supplies to the beneficiaries without any delays. (BYTE PRATIMA(TELUGU))PTC/MDK 9**

**REGIONAL NEWS BULLETIN 8TH APRIL, 2026**

**MSV:HR (Released at 17:00)**
**PAGE NO: 05**

**MOTHER DAY: Siddipet District Collector K. Hymavathi urged pregnant women to utilize the improved medical services available at all government maternal and child health centers. Participating in the "Safe Mother Day" event at the Siddipet District General Hospital as part of the 99-day action plan, she highlighted that a special health week is being observed from April 6 to 11. She emphasized that the program aims to protect maternal and child health from conception through delivery. The Collector further advised expectant mothers to follow medical guidance, maintain a nutritious diet, and prioritize mental well-being for a healthy pregnancy.' PTC/ SDPT 9**

**MANCHERIAL:Mancherial District Collector Kumar Deepak emphasized the government's commitment to maternal and child care by promoting institutional deliveries in government hospitals. During a Safe Motherhood Day event held alongside DMHO Dr. Anita and Mayor Darni Madhukar, he highlighted that the 99-day action plan prioritizes sanitation and public health. To enhance medical infrastructure, the government is investing 129.25 crore rupees for a hospital and 23.75 crore rupees for a critical care unit. The Collector instructed officials to accelerate these construction projects to ensure quality healthcare services are accessible to the public as quickly as possible. PTC/MNCL 9**

**SEETHAKKA: Minister Seethakka conducted a review meeting at the Secretariat regarding Mission Bhagiratha, MGNREGA works, and the implementation of the PESA Act in agency villages. During the session, officials confirmed that sufficient water reserves are available in reservoirs to meet rural drinking water needs. The Minister directed authorities to ensure careful water usage and requested daily supply reports to monitor the situation closely. Emphasizing that the next two months are critical, she instructed officials to prepare alternative arrangements at source points if**

**shortages arise, ensuring that no village faces a water crisis during the peak summer period. DESK 9**

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 8TH APRIL, 2026**

**MSV:HR (Released at 17:10)**
**PAGE NO: 06**

**<u>HEADLINES</u>**

**1. Minister for Animal Husbandry and Sports, Vakiti Srihari, emphasized that the Telangana government prioritizes strengthening the education sector.**

**2. BJP Telangana State President N. Ramchander Rao lauded the "Nari Shakti Vandan Adhiniyam" as a historic step toward achieving 33% women's reservation starting in 2029.**

**3. The Reserve Bank of India has kept interest rates unchanged at 5.25%. While announcing the first bi-monthly monetary policy for the current fiscal year, RBI Governor Sanjay Malhotra confirmed the status quo.**

**4. India has welcomed the ceasefire reached between the United States and Iran, expressing hope that it will lead to lasting peace in West Asia.'**

**<u>ORDER</u>**

**SRIHARI – NARI SHAKTI – SEETHAKKA- PEDDAPALLI – HARISH- KOMATIREDDY**

**<u>BREAK</u>**

**RBI – CEASEFIRE – DAMODAR- – MOTHER DAY – MANCHERIAL - MEDAK – DOUBLE BEDROOM – JAGTIAL – STRAY DOGS - OTHER ITEMS IF ANY……**